గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
మంగళవారం - 08 - అక్టోబర్ - 2024

# పీఎం యశస్వికి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీబ్యూరో: పీఎం యశస్వికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్‌ల కోసం బీసీ, ఈబీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కోరారు. ఎంపికైన 9, 10వ తరగతి విద్యార్థులకు రూ.75వేల చొప్పున ఉపకార వేతనం అందిస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు రూ.1.25 లక్షలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని, పట్టణంలో వార్షిక ఆదాయం రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.1.50లక్షలకు మించరాదని వెల్లడించారు.

బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

కాళోజీ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ నర్సింగ్ కళాశాల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 2024-25 విద్యా సంవత్సరానికి నాలుగేండ్ల బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి టీజీ-ఈఏపీసెట్-2024లో అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్‌సైన్సెస్ వారు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం నుంచి ఈ నెల 14 వరకు https://tsparamed.tsche.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తర్వాత అర్హత ప్రమాణాల ఆధారంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తాత్కాలిక ఫైనల్ మెరిట్ స్థానం సిద్ధం చేయనున్నట్టు వివరించారు.

### తిరుమల అన్న ప్రసాదంలో జెర్రీ దుమారం..

# దుష్ప్రచారమంటున్న టీటీడీ

తిరుపతి: తిరుమలలో అన్న ప్రసాదం లో జెర్రీ ప్రత్యక్షం అయిందన్న ప్రచారం కలకలం రేపింది. పాంచజన్యము అన్న ప్రసాద కేంద్రంలో పెరుగన్నం స్వీకరించిన భక్తుడికి జెర్రీ కనిపించిదన్న వార్త కలవరపాటుకు గురిచేసింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన పై భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలుపడంతో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం సోషల్ మీడియాలోనూ వైరల్ కావడంతో టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది. దీంతో టీటీడీ స్పందించింది. అన్న ప్రసాదంలో జెర్రీ పడిందన్న విషయం పూర్తిగా దుష్ప్రచారమని ప్రకటన విడుదల చేసింది. మాధవ నిలయంలోని అన్నప్రసాద కేంద్రంలో తాను తిన్న అన్నప్రసాదంలో జెర్రీ కనబడిందని భక్తుడు చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని టీటీడీ తెలిపింది. తిరుమల శ్రీవారి దర్శనార్థం వేలాదిమంది భక్తులకు వడ్డించడానికి పెద్ద మొత్తంలో అన్నప్రసాదాలను తయారుచేస్తోందని, జెర్రీ వచ్చిందని సదరు భక్తుడు పేర్కొనటం ఆశ్చర్యకరంగా ఉందని టీటీడీ పేర్కొంది. ఒకవేళ పెరుగు అన్నాన్ని కలపాలంటే కూడా ముందుగా వేడి చేసిన అన్నాన్ని బాగా కలియపెట్టి తరువాత పెరుగు కలుపుతారని, అలాంటప్పుడు జెర్రీ ప్రత్యక్షం కావడం అనేది కావాలని చేసిన చర్య మాత్రమే గానే భావించాల్సి వస్తుందని టీటీడీ ప్రకటనలో అభిప్రాయపడింది. భక్తులెవరూ ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

### హర్యానా సీఎంగా కుమారి సెల్జా?..

# భూపిందర్ హుడా ఏమన్నారంటే..

న్యూఢిల్లీ: దేశంలో బీజేపీ హవా క్రమంగా తగ్గిపోతున్నది. గత పదేండ్లలో నాలుగైదు మినహా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కాషాయ జెండా ఎగురవేశాయి. అయితే ప్రభుత్వ వ్యతిరేకత పెరిగిపోతుండటం, మోదీ మేనియా పడిపోవడంతో ప్రతిపక్షాలు పుంజుకుంటున్నాయి. బీజేపీ గద్దెదించడమే అజెండాగా ఒక్కో రాష్ట్రంలో పాగావేస్తూ వస్తున్నాయి. తాజాగా ఎన్నికల ముగిసిన హర్యానా , జమ్ముకశ్మీర్‌లోనూ కమలం పార్టీ ప్రతిపక్షానికి పరిమితమవనుందని ఎగ్జిట్‌పోల్స్ స్పష్టం చేశాయి. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్‌కు బ్రేక్ వేసిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీని ఇవ్వనున్నాయని పేర్కొన్నాయి. దీంతో రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేదానిపై చర్చ నడుస్తున్నది. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకురాలు కుమారి సెల్జా పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. సీఎం పీఠంపై సెల్జా కూర్చునే అవకాశాలు ఎక్కువగా ఉందన్న చర్చనడుస్తున్నది. దానికోసం ఆమె కూడా జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ సీనియర్ నేత భూపిందర్ హుడా ఏమన్నారంటే.. మనది ప్రజాస్వామ్యం. ముఖ్యమంత్రి ఎవరైనా కావచ్చు. అయితే ఆ విషయాన్ని నిర్ణయించేది ఎమ్మెల్యేలు, పార్టీ అధిష్ఠానమని వెల్లడించారు. పార్టీ చెప్పినట్లు అంతా నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. తాము ఎన్ని స్థానాలు గెలుస్తామన్న దానిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. అయితే మెజార్టీ సీట్లలో విజయం సాధిస్తామన్న నమ్మ ఉందని చెప్పారు. కాగా, ముఖ్యమంత్రి పదవి కోసం కుమారి సెల్జా, రణ్‌దీప్ సుర్జేవాలా గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇద్దరిలో అధిష్ఠానం ఎవరివైపు మొగ్గుచూపుతుందో చూడాలి మరి. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. శనివారం ఒక విడతలో అన్ని సీట్లకు పోలింగ్ జరిగింది. హర్యానాను హస్తం పార్టీ చేజిక్కించుకుంటుందని, 44 నుంచి 61 స్థానాలు వస్తాయని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు అంచనావేశాయి. ఈ నెల 8న ఓట్లను లెక్కించనున్నారు.

# అభిమాని కోరిక తీర్చిన ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. తనతో ఫోటో దిగాలన్న అభిమాని కోరికను చంద్రబాబు తీర్చారు. రేణిగుంటకు చెందిన మానసిక వికలాంగుడైన పసుపులేటి సురేంద్రబాబు (30) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి చిన్న తనం నుంచి చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. తాను చనిపోయే లోపు అభిమాన నాయకుడు చంద్రబాబుతో ఫోటో దిగాలన్న కోరిక సురేంద్రబాబుకు ఉంది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో తిరుమల పర్యటన ముగించుకుని శనివారం రేణిగుంటలో విమానం ఎక్కేందుకు ఎయిర్ పోర్టుకు వెళుతున్న చంద్రబాబు విమానాశ్రయం గేటు వద్ద వాహనం దిగి సురేంద్రబాబును పరామర్శించారు. ఫోటో దిగాలన్న అతని కోరికను నెరవేర్చడంతో పాటు సురేంద్రబాబుకు చికిత్స నిమిత్తం రూ.5లక్షల చెక్కును అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని, భయపడొద్దని చంద్రబాబు భరోసా ఇచ్చారు. తమ అభిమాన నేత ఆప్యాయంగా పలకరించి ఫోటో దిగడంతో సురేంద్రబాబు సంతోషాన్ని వ్యక్తం చేశాడు.

## ఎంజీఆర్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్...

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడు మాజీ సీఎం, దిగ్గజ నటుడు ఎంజీఆర్‌పై తాజాగా ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) పార్టీ ఏర్పాటై ఈ నెల 17తో 53 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీఆర్ అభిమానులకు జనసేనాని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంజీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. "చిన్నప్పుడు చెన్నైలో ఉన్న సమయంలోనే 'పురచ్చి తలైవర్', శ్రీ ఎంజీఆర్ గారి పట్ల ప్రేమ, అభిమానం నాలో అంతర్భాగంగా ఉన్నాయి. ఆ ప్రేమాభిమానాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా అలాగే ఉన్నాయి. రాబోయే అన్నాడీఎంకే 53వ ఆవిర్భావ దినోత్సవం (అక్టోబర్ 17న) సందర్భంగా 'పురచ్చి తలైవర్' ఆరాధకులు, అభిమానులందరికీ నా శుభాకాంక్షలు. మైలాపూర్‌లో చదువుతున్నప్పుడు మా తమిళ భాషా ఉపాధ్యాయుడి ద్వారా పురచ్చి తలైవర్ గురించి నేను మొదటిసారిగా తెలుసుకున్నాను. పరోపకారం, దయాగుణం, నిష్కపటత్వం, తన ప్రజల పట్ల శ్రద్ధ ఈ నాలుగు విషయాలను కలిగి ఉన్న రాజులా ఆయన వెలుగొందారు" అని పవన్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. కాగా, ఈ ట్వీట్ పవన్‌ను వ్యతిరేకిస్తున్న తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి చెక్ పెట్టేలా, ఏఐఏడీఎంకేకి దగ్గరయ్యేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సనాతన ధర్మం విషయంలో డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను తిరుమలలో నిర్వహించిన వారాహి డిక్లరేషన్ సభలో పవన్ తిప్పికొట్టిన విషయం తెలిసిందే. దాంతో జనసేనాని లక్ష్యంగా డీఎంకే పార్టీ సోషల్ మీడియా వింగ్ పాత వీడియోలను పోస్ట్ చేస్తూ ట్రోల్ చేయడం మొదలెట్టింది. అంతటితో ఆగకుండా ఉదయనిధి అనుచరులు ఈ వివాదంలోకి చిరంజీవిని లాగారు. 'మీ సోదరుడిని ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి' అంటూ చిరును ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దానికి కౌంటర్‌గానే పవన్ కల్యాణ్ ఇప్పుడీ ట్వీట్ చేసి ఉంటారని తెలుస్తోంది. ఇప్పుడు డీఎంకే వారు జనసేనానిపై ఏ వ్యాఖ్యలు చేసినా... జనసేన శ్రేణులతో పాటు ఏఐఏడీఎంకే వారు కూడా పవన్‌కు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది.

### తెలంగాణ సర్కార్

### తాజా ఆర్డినెన్స్‌కు గెజిట్ విడుదల ..

# హైడ్రాకు మరింత బలం

హైదరాబాద్: బల్దియా చట్టంలో కొత్త సెక్షన్ (374 బీ) చేరుస్తూ తెలంగాణ సర్కార్ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలుపగా, శనివారం రాజ్ భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హైడ్రాకు మరింత బలాన్ని చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ ను తీసుకువచ్చింది. తాజా చట్టం ద్వారా జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు సమకూరే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం ఏ ఇతర సంస్థకైనా బదిలీ చేయవచ్చు. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు సమకూరే అధికారాలను హైడ్రాకు బదలాయించాలని ఇటీవల జరిగిన క్యాబినెట్ భేటీ నిర్ణయించింది. అయితే అసెంబ్లీ సమావేశాలకు మరింత సమయం ఉండటంతో ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని తక్షణం అమల్లోకి తెచ్చేందుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని గవర్నర్‌కు ప్రతిపాదనలను పంపారు. గవర్నర్ ఆమోదించడంతో తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆర్డినెన్స్ అమలు ఆరు నెలల వరకూ ఉండనున్న నేపథ్యంలో ఆ లోపు రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ఈ చట్ట సవరణకు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోనుంది. సెక్షన్ 374 బీ లోని అధికారాలను హైడ్రాకు బదలాయిస్తే జీహెచ్‌ఎంసీ పరిధిలో హైడ్రా కమిషనర్ ఎటువంటి చట్టపరమైన అవాంతరాలు లేకుండా నేరుగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

# బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఉద్దేశించిన సొమ్ములో అవినీతికి పాల్పడుతున్నాయని, రైతుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెసను 'అర్బన్ నక్సల్స్ ముఠా' నడుపుతోందని, ప్రజలు ఐక్యంగా ఉండి ఆ పార్టీ ప్రమాదకర ఎజెండాను తిప్పికొట్టాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం బంజారాలను వేధించిందని, బ్రిటీషర్లు దేశాన్ని వదిలివెళ్లిపోయిన తర్వాత ఆ వేధింపులను కాంగ్రెస్ కొనసాగించందన్నారు. బంజారాలను ప్రధాన స్రవంతిలోకిరాకుండా అడ్డుకుందన్నారు. వాషిం జిల్లాలోని పోహారాదేవి గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న బంజారా విరాసత్ మ్యూజియం భవిష్యత్తుతరాలకు బంజారా సమాజం గొప్ప సంస్కృతిని పరిచయం చేస్తుందన్నారు. ఆ గ్రామంలోని జగదాంబ మాత ఆలయాన్ని మోదీ సందర్శించి పూజలు చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావు మహారాజ్ సమాధులను సందర్శించి నివాళి అర్పించారు. కాగా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 18వ విడత కింద 9.5కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లను ప్రధాని బదిలీ చేశారు.

# తిరుమల లడ్డూ ప్రసాదంపై ఇంకా కొనసాగుతున్న రాజకీయం

మొదటి పేజి తరువాయి



'కల్తీ నెయ్యి వాడలేదని ఈవో చెప్పినా, లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉందని ముఖ్యమంత్రి ఎలా చెబుతారు? ఆధారాలు లేకపోయినా సీఎం మీడియా ముందు అలా ఎలా మాట్లాడుతారు? ఒకవైపు విచారణ జరుగుతుండగా.. ఆ వ్యాఖ్యలతో సిట్ ప్రభావితం కాదా? తమ నివేదిక తప్పు కావచ్చని స్వయంగా ఎన్‌డీడీబీ రిపోర్టులోనే రాశారు కదా? ఎన్‌డీడీబీ నివేదికపై సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదు? అదొక్కటే కాదు.. దేశంలో ఎన్నో ల్యాబ్స్ ఉన్నాయి కదా? ముఖ్యమంత్రి ప్రకటనకు పూర్తి విరుద్ధంగా ఈవో ప్రకటన ఉంది. ఆ నెయ్యి వాడనే లేదని ఈవో చెప్పారు. సీఎం చేసిన ప్రకటనకు ఎలాంటి ఆధారాలు లేవు. దర్యాప్తునకు ఆదేశించినప్పుడు పదాల గారడీ ఎంత మాత్రం అవసరం లేదు. ఎన్‌డీడీబీ నివేదిక జూలైలో వస్తే దానిపై ముఖ్యమంత్రి ఎందుకు సెప్టెంబరులో మాట్లాడినట్లు? జూలైలోనే ఎందుకు మాట్లాడలేదు? మీడియాతో మాట్లాడటానికి ముందు లడ్డూలను పరీక్షించడం సరైనదని సీఎం భావించలేదా? అసలు బహిరంగ ప్రకటనలు ఎందుకు చేయాలి? దాని వల్ల సిట్ దర్యాప్తు ప్రభావితం కాదా? అది కోట్ల మంది మనోభావాలను దెబ్బ తీస్తుందని తెలియదా? సిట్ ఏర్పాటు చేసినా, ఇంకా కల్తీ నెయ్యిపై ప్రకటన ఎలా చేస్తారు? మీడియాతో ఎలా మాట్లాడుతారు?'.. అని సుప్రీంకోర్టు గత 30వ తేదీన వ్యాఖ్యానించింది అని చెప్పారు.

**ఈవో, సీఎం పరస్పర విరుద్ధ ప్రకటనలు**

'ఎఫ్ఐఆర్ సెప్టెంబరు 25న రిజిస్టర్ చేస్తే.. అంతకు ముందే సెప్టెంబరు 18న ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి స్టేట్‌మెంట్ ఇచ్చాడు. సిట్ ఏర్పాటైంది సెప్టెంబరు 26న అయితే.. అంతకన్నా ముందే ఎలా ప్రకటన ఇచ్చాడంటూ.. సీఎం బహిరంగ ప్రకటన కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తుందని కోర్టు చెప్పింది. ఇన్ని రకాలుగా చంద్రబాబును సుప్రీంకోర్టు ఆక్షేపించింది. అయితే మళ్లీ ఇవాళ కూడా.. కల్తీ నెయ్యి వాడలేదని ఈవో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు చేసిన తప్పును సుప్రీంకోర్టు ఎత్తి చూపింది. బాబు తాను స్వయంగా ఏర్పాటు చేసుకున్న సిట్‌ను రద్దు చేస్తూ.. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఇద్దరు సీబీఐ అధికారులు, వారికి సహకారం అందించడానికి ఇద్దరు రాష్ట్ర అధికారులు.. వీరికి తోడు ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నుంచి ఒకరు నియమితులవుతారని.. వీరందరూ లడ్డూకి సంబంధించిన విషయంపై నివేదిక ఇస్తారని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇంత స్పష్టంగా సుప్రీంకోర్టు ఆదేశించినా.. చంద్రబాబులో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించలేదు. ఆయనకు వ్యక్తిత్వం ఉంటే ముందు ప్రజలను క్షమాపణ కోరాలి. తర్వాత తిరుమలలో తప్పు చేశానని స్వామి వారిని వేడుకోవాలి. అవేవీ చేయడం లేదు. టీడీపీ దుష్ప్రచారం ఆపలేదు' అని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# జమ్మూ కశ్మీర్లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి వైపే మొగ్గు!

మొదటి పేజి తరువాయి




జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమిలో జేకేఎన్ఎస్ 33-35, కాంగ్రెస్ 13-15 స్థానాలు గెలవవచ్చు. జేకేఎన్సీ 29 శాతం, కాంగ్రెస్ 14 శాతం, బీజేపీ 24 శాతం, జేకేపీడీపీ 16 శాతం, ఏఐపీ 5 శాతం, ఇతరులు 12 శాతం ఓట్లు పొందవచ్చని సర్వేలో తేలింది. కలిసి పోటీ చేసిన జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమికి 43 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ మార్జిన్ ఉండే అవకాశాలున్నాయి.

జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఎవరికి ప్రాధాన్యతిస్తారని సర్వేలో కోరగా జేకేఎన్సీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు సుమారు 28 శాతం మంది మద్దతిచ్చారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వెలబుచ్చారు. ఒమర్ అబ్దుల్లా తండ్రి, రాష్ట్ర సీనియర్ నేత, మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాకు సుమారు 2 శాతం మందే మద్దతిచ్చారు. జేకేపీడీపీ అధినేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి, ఏఐపీ అధినేత లోక్సభ సభ్యులు ఇంజినీర్ రషీద్కు చెరో 8 శాతం మద్దతు సర్వేలో కనిపించింది. కాంగ్రెస్-జేకేఎన్సీ మధ్య పొత్తు ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దాదాపు 46 శాతం మంది కాంగ్రెస్-జేకేఎన్సి కూటమి తమ ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుందని విశ్వసించారు. హిందువుల ఏకీకరణతో ప్రయోజనం పొందాలని చూసిన బీజేపీకి జమ్మూ ప్రాంతంలో లబ్ది చేకూరింది. జమ్మూలో కాంగ్రెస్ పేలవమైన ప్రచారం కూడా బీజేపీకి కలిసివచ్చింది. అధిక ప్రచారంతో నిత్యం వార్తల్లో ఉన్న అవామీ ఇత్తేహాద్ పార్టీ (ఏఐపీ) ఒక్క సీటుకే పరిమితం కావచ్చు. పీపుల్స్ కాన్ఫరెన్స్, అప్నీ పార్టీ వంటి చిన్న పార్టీలను కలుపుకొని మొత్తంమీదా ఇతరులకు దాదాపు 4 నుండి 5 సీట్లు రావచ్చని సర్వేలో తేలింది. అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉందని సర్వేలో వెల్లడైంది. ఉపాధి కల్పన, ఆర్థికాభివృద్ధి పరంగా ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న సవాళ్లను ఓటర్లు ఎత్తిచూపారు. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు విద్యుత్ చార్జీల పెరుగుదల, ఆశించిన అభివృద్ధి లేకపోవడం ఎన్నికల్లో కీలకాంశాలుగా మారాయి. అభివృద్ధిలో కొంత మెరుగ్గా ఉందని 30 శాతం మంది అభిప్రాయపడినా, 40 శాతం కంటే ఎక్కువ మంది గత 5-6 సంవత్సరాలలో అభివృద్ధికి సంబంధించి ఎటువంటి మార్పు కనిపించలేదని చెప్పారు. 22 శాతం మంది అభివృద్ధి మరింత దిగజారిందన్నారు. ఇటీవల శాంతిభద్రతలు గణనీయంగా మెరుగుపడ్డాయని 30 శాతం మంది చెప్పగా, మిగతావారు పెదవి విరిచారు. జమ్మూ కశ్మీర్ పురోగతిపై కేంద్ర ప్రభుత్వం పలు హామీలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో భద్రతకు సంబంధించి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కనిపించింది. మౌలిక సదుపాయల కల్పన, ఆరోగ్య పరిరక్షణ, విద్యాపరంగా అభివృద్ధిపై ప్రజల్లో ఆందోళన కనిపించింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019 ఆగస్టులో జమ్మూ కశ్మీర్కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయడం, రాష్ట్ర హోదాను తొలగించి లడఖ్ను వేరు చేస్తూ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించడంపై అత్యధిక ప్రజలు ఆగ్రహంగా ఉన్నట్టు సర్వేలో స్పష్టమైంది. రాష్ట్ర హోదాను తిరిగి కల్పించాలని 67 శాతం మంది గట్టిగా కోరారు. జమ్మూ కశ్మీర్లో 2014 తర్వాత దాదాపు దశాబ్ద కాలం అనంతరం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడతో రాజకీయంగా అనేక ఆసక్తికరమైన అంశాలున్నాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో బీజేపీ, జేకేపీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిరది. అనేక రాజకీయ పరిణామాల మధ్య ఈ సంకీర్ణ ప్రభుత్వం 2018లో రద్దయ్యింది. 2022లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అసెంబ్లీ స్థానాల సంఖ్య 83 నుండి 90 పెరగడంతో రాజకీయంగా ఇది కీలకంగా మారింది. బీజేపీ ఆశలు పెట్టుకున్న జమ్మూ ప్రాంతంలో సీట్లు 37 నుండి 43కు పెరగగా, కశ్మీర్ లోయలో సీట్లు 46 నుండి 47కు పెరిగాయి. పీపుల్స్ పల్స్, డిజిటల్ వార్త సంస్థ సౌత్ ఫస్ట్ సంస్థలు సంయుక్తంగా జమ్మూ కశ్మీర్ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు పీపీఎస్ విధానంలో 25 నియోజకవర్గాలను ఎంపిక చేసుకొని సర్వే సర్వేహించాయి. శాస్త్రీయమైన పద్ధతిలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ నుండి నాలుగు పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఎలక్ట్రోల్ రోల్స్ నుండి అన్ని ప్రాంతాల్లో కులం, మతం, వయస్సు, పురుషులు, మహిళలు సరిసమాన నిష్పత్తిలో ఉండేలా ఎంపిక చేసుకొని మొత్తం 2016 సాంపిల్సును సర్వే కోసం సేకరించడం జరిగింది. సర్వే కోసం తయారు చేసిన నిర్మాణాత్మకమైన ప్రశ్నాపత్రంతో సంస్థ తరఫున రీసెర్చ్ స్కాలర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు క్షేత్రస్థాయిలో ఓటర్లను ముఖాముఖిగా కలుసుకొని వారి అభిప్రాయాలను సేకరించింది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల సర్వే నివేదికను పీపుల్స్ పల్స్ డైరెక్టర్ ఆర్.దిలీప్ రెడ్డి నేతృత్వంలో పీపుల్స్ పల్స్ సీనియర్ పరిశోధకులు జి.మురళీకృష్ణ, ఐ.వి.మురళీకృష్ణశర్మ రూపొందించారు.

### ప్రజల ఆస్తి తగ్గుతుంటే..

# మీ ఆస్తులెలా పెరిగాయి?



కొందరు వ్యక్తులు తమ ఫామ్‌హౌజ్‌లను రక్షించుకోవడం కోసం మూసీ నిర్వాసితులను ఒక రక్షణ కవచంలా వాడుకుంటున్నారు. వారి కుట్రలను అర్థం చేసుకోవాలి. మూసీ నిర్వాసితులను ప్రభుత్వం అనాథలను చేయదు. వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదే. మూసీ రివర్, బఫర్ జోన్లలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుంటుంది. పేదలకు మేలు చేసే విషయంలో విపక్ష నేతలతో సహా ఒక కమిటీ వేస్తాం. పేదలకు మేలు జరిగేలా తగు సూచనలు చేయాలి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సచివాలయానికి రావాలి. వారితోపాటు నేను, డిప్యూటీ సీఎం, అధికారులు కూర్చుందాం. మూసీ ప్రణాళికలపై చర్చిద్దాం. ప్రజలకు ఇళ్లు ఇస్తే మేలు జరుగుతుందా? లేక డబ్బులిస్తే మేలు జరుగుతుందా అనే విషయాలపై ఆలోచిద్దాం.

మూసీని కాపాడుకోవాలి..

మూసీ నది, చెరువులు, కుంటలు చివరకు నాలాలను సైతం ఆక్రమించారు. ఇలాగే వదిలేస్తూ.. మూసీ నదిని మూసేద్దామా? 1908లో వరదలు వచ్చినప్పుడు జరిగిన విపత్తు వంటివి పునరావృతం కావొద్దంటే మూసీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. గుజరాత్‌లో సబర్మతి నదిని నరేంద్ర మోదీ ప్రక్షాళన చేస్తే చప్పట్లు కొట్టిన బీజేపీ నాయకులు.. మూసీ ప్రక్షాళన అంటే మాత్రం ఎందుకు సహకరించడం లేదు?

ఆస్తుల లెక్కలు చూద్దామా?

తెలంగాణ ప్రజల ఆస్తులు తగ్గుతుంటే.. గత ప్రభుత్వంలోని వారి ఆస్తులు ఎలా పెరిగాయి? 2004లో కేసీఆర్, 2005లో హరీశ్‌రావుల ఎన్నికల అఫిడవిట్ల నుంచి.. ఇప్పటి వాళ్ల ఆస్తుల వివరాలను చూద్దామా. కొందరు సోషల్ మీడియాతో అధికారంలోకి రావాలని కలలు కంటున్నారు. కానీ సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం ఏమోగానీ.. చర్లపల్లి జైలుకు వెళ్లడం మాత్రం ఖాయం.

నిర్వాసితులకు మలక్‌పేట, అంబర్‌పేటల్లో ఇళ్లు

మూసీ నిర్వాసితులకు మంచి జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మలక్‌పేట్‌లో ఉన్న రేస్‌కోర్స్, అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీలను హైదరాబాద్ శివార్లకు తరలిస్తాం. ఈ ప్రాంతాల్లో మూసీ నిర్వాసితులకు ఇళ్లు కట్టిద్దాం. కేటీఆర్, హరీశ్‌రావులకు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే.. వారికి ఉన్న వందల ఎకరాల ఫామ్‌హౌజ్‌ల నుంచి కొన్ని ఎకరాలను నిరుపేదలకు పంచి ఇవ్వాలి. బీఆర్‌ఎస్ పార్టీ ఖాతాలో రూ.1,500 కోట్లు ఉన్నాయి. అందులో నుంచి రూ.500 కోట్లు పేదలకు ఇవ్వొచ్చుకదా! బీఆర్‌ఎస్ హయాంలో కేవలం రూ.17 వేలకోట్లు రుణమాఫీ చేస్తే మేం నెల రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం. రైతులెవరూ రోడ్ల మీదికి రావొద్దు. ఏవైనా సమస్యలుంటే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే సమస్య తీరిపోతుంది.."అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# వాలంటీర్లకు భారీ గుడ్ న్యూస్..!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. తాజాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో వాగ్దానాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది. ఈ నెల 10వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అందులో భాగంగా కూటమి సర్కార్ ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్లకు కీలక హామీ ఇచ్చింది. వారికి గౌరవ వేతనం పెంచడమే కాకుండా వారిని విధుల్లో కొనసాగిస్తామని, ఎవ్వరూ రాజీనామా చేయవద్దని హామీ ఇచ్చింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా సరే వారికి జీతాలు పెరగలేదు. వారికి అందించాల్సిన వేతనాలు కూడా అందలేదు. సీఎం చంద్రబాబు ముందు ఎన్నిసార్లు వాలంటీర్ల ప్రస్తావన వచ్చినప్పటికీ వారికి త్వరలోనే మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్తూ వస్తున్నారు. గత వైసీపీ సర్కార్ వాలంటీర్ల సాయంతోనే అన్ని పథకాలను ప్రజలకు చేరవేసేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారు అయిపోయింది. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, వాలంటీర్లు కీలకంగా వ్యవహరించిన పెన్షన్ల పంపిణీలో కూడా వారికి పాత్ర శూన్యంగా మారింది.

ఈ కేబినెట్ భేటీలోనే...

ఇటీవలే నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు త్వరలోనే వాలంటీర్లకు సంబంధించి గుడ్ న్యూస్ చెప్తామని అన్నారు. దీంతో ఈ వారంలో నిర్వహించే కేబినేట్ సమావేశంలో వాలంటీర్లకు సంబంధించి ప్రస్తావన వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీంతో వారికి సంబంధించి మంత్రి వర్గం గుడ్ న్యూస్ చెప్పే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశంలో వాలంటీర్లకు ఏ విభాగంలో విధులకు కేటాయించాలనే దానిపై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గౌరవం వేతనం రూ.10వేలపైన కూడా సీఎం చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. వారికి దీంతో పాటుగా టెక్నికల్ స్కిల్స్ కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### టీడీపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ఏపీలో వాలంటీర్ల కొనసాగింపుపై సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో.. టీడీపీ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ కొనుగోలు కోసం వాలంటీర్లకు ప్రతి నెలా ఇచ్చే రూ.200ల భత్యం నిలిపివేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచుకునేందుకు, ప్రజలకు వివరించేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో వాలంటీర్లకు పేపర్ భత్యం అందించేవారు. సర్క్యులేషన్ ఎక్కువగా ఉన్న పేపర్ కొనుగోలు చేసేందుకు గానూ ప్రతి నెలా రూ.200 భత్యాన్ని 2.60 లక్షల మంది వాలంటీర్లకు చెల్లిస్తూ వచ్చారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ రూ.200 భత్యాన్ని నిలిపివేయనున్నట్లు సమాచారం.

# మూసీ నిర్వాసితుల జీవనోపాధికి ప్రత్యేక కమిటీ

హైదరాబాద్ : మూసీ నది నిర్వాసితుల జీవనోపాధి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా సెర్ప్ (ఎస్ఈఆర్‌పీ) సీఈఓ, వైస్ చైర్మన్‌గా జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తోపాటు మరో 12 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో వివిధ శాఖల అధికారులున్నారు. మూసీ నది నిర్వాసితుల జీవనోపాధి దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఈ కమిటీ బాధ్యత.. నిర్వాసితులను వేరే ప్రాంతాలకు మార్చిన సమయంలో వచ్చే సమస్యలను ముందుగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు తగిన సూచనలు, కార్యాచరణ నివేదికను 30 రోజుల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా.. పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లిన వారికి బతుకుదెరువు కోసం నైపుణ్య శిక్షణ అందిస్తారు. మహిళలను స్వయం సహకార బృందాల్లో చేర్చి, బ్యాంకుల సహకారంతో వడ్డీ లేని రుణాలిచ్చేలా కృషి చేస్తారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటారు. మూసీ నిర్వాసిత కుటుంబాల్లో చదువుకునే విద్యార్థుల చదువు ఆగకుండా ఉండేలా చర్యలు చేపడతారు. ఈ పనులన్నీ సక్రమంగా కొనసాగించేందుకు, పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్కులను ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు సూచిస్తారు.

## ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఆడపిల్లలకు రక్షణ లేదు



అమరావతి: సీఎం సొంత జిల్లాలోనే ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పుంగనూరు నియోజకవర్గంలో ఏడేళ్ల పాపను కిడ్నాప్ చేసి కిరాతకంగా హత్యచేసిన ఉదంతం గుండెను పిండేస్తుందన్నారు. తమకూతురు అదృశ్యమైందని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కాపాడలేకపోయారని. నాలుగు రోజుల తర్వాత సమీప ప్రాంతంలోనే బాలిక శవమై కనిపించిందంటే సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి ఏం చేస్తున్నారని రోజా ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ అసమర్థత కాదా అన్నారు. లోకేష్ నియోజకవర్గంలో 24 గంటల్లో ముగ్గురు మహిళలపై అత్యాచారం జరిగిందంటే వీళ్లకు పాలించే అర్హత ఉందా అన్నారు. మాజీ సీఎం జగన్ పుంగనూరు వస్తున్నారంటే హోంమంత్రి పరుగులు తీస్తున్నారన్నారు. ఇప్పటికైనా పుంగనూరు ఘటనలో నిందితులను అరెస్ట్ చేసి శిక్షించాలని రోజా డిమాండ్ చేశారు.

## దక్షిణాఫ్రికాలో మెరిసిన మహబూబాబాద్ అమ్మాయి




(గౌతమ్ న్యూస్): దక్షిణాఫ్రికాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్లో ఇండియా తరఫున 76 కేజీల విభాగంలో మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలానికి చేందిన సుకన్య రజతం సాధించింది. జాతీయ స్థాయిలో పతకం గెలవడంతో జిల్లాలో ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారు. తన సొంత గ్రామంలో సంబురాలు అంబారాన్నంటాయి. అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని తెలుగునాట ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## బతుకమ్మ చీరల పంపిన ఎప్పుడు



(గౌతమ్ న్యూస్): మరో నాలుగు రోజులో తెలంగాణ రాష్ట్ర పండగ ఆడ బిడ్డల కొంగు బంగారం బతుకమ్మ పండగ ముగుస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణి చేయకపోవానికి కున్సి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు భీమ్ విమర్శించారు గత ప్రభుత్వం వారం రోజులు ముందుగానే బతుకమ్మ చీరలు పంపిణి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు చీరలు పంపిణి చేయపోవడం పట్ల రాష్ట్ర పండగ అయినటువంటి బతుకమ్మ పై ప్రభుత్వాన్ని ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతుందని ఆయన ఆరోపించారు

## దేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి కీ ఆకర్సితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ, మండల ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప




(గౌతమ్ న్యూస్): కృష్ణ మండలం హిందూపూర్లో జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు ఇంటింటికి తిరిగి నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లొ మల్లారెడ్డి గౌడ, నర్సిరెడ్డి గౌడ, బూత్ అధ్యక్షులు ప్యాట్ల సిద్దప్ప, గౌరీశంకర్, గురిపు మల్లేష్, హన్మన్, ఎండి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ లబ్దిదారుల ప్రొసిడింగ్స్ పంపిణీ



(గౌతమ్ న్యూస్): ఈరోజు ఎర్సన్ పల్లి గ్రామంలో ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి అన్న గారి ఆదేశాల మేరకు మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ లబ్దిదారుల ప్రొసిడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ గణేష్ అన్న ,బిల్డర్ తాయప్పా,నాగరాజు,రాజేందర్ ,అలాగే ఏర్సన్ పల్లి కా0గ్రెస్ ముఖ్య నాయకులు కె.శంకర్ ,కె.శ్రీనివాసులు,పెద్దకాజ ,పెద్ద నర్సింలు,టీ,రంగప్ప , పి, రంగప్ప ,ఆటో శ్రీను ,రఘు,చెన్నప్ప,డబ్బా వెంకటేష్,చిన్న కాజా ,చిట్యాల రవి,కె,శ్రీకాంత్,డ్రైవర్ కుర్మయ్య ,శ్రీనివాసులు,గ్రామ పెద్దలు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మనుధర్మానికి వ్యతిరేకంగా మహిళలు పోరాడాలి..



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత దేశంలో మతోన్మాదం ముసుగులో మనుధర్మాన్ని తిరిగి తీసుకురావడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ తరుణంలో మహిళలు సంఘటితంగా మనుధర్మానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్తీ సుభద్ర .కల్తీ కోటమ్మ పిలుపునిచ్చారు ప్రగశీలా మహిళా సంఘం పిఓడబ్ల్యూ టేకులపల్లి మండల స్థాయి సదస్సు టేకులపల్లి లో పూసమ్ రుక్కమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టాలని ప్రభుత్వం తీసుకొస్తున్న మను ధర్మానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. మహిళల హక్కుల కోసం మహిళా రిజర్వేషన్ల కోసం కుటుంబ వేధింపులు. వరకట్న వేధింపులు మహిళలపై అత్యాచారాలు పై మహిళలు సంఘటితంగా ఉద్యమించినప్పుడు మాత్రమే మహిళలకు రక్షణ అని అన్నారు .ప్రభుత్వాలు మహిళపై జరుగుతున్న అనేక రకాల వేధింపులు అరికట్టడంలో వైఫల్యం చెందాయని అన్నారు .మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నాయకులు పాయం అరుణ, మీసం రాజేశ్వరి, చింత ఈశ్వరి, దుబాకుల లత, పూసం రుక్కమ్మ, రాయిండ్ల రాణి, సువర్ణపాక కృష్ణవేణి , ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, పాల్గొన్నారు.

## మైనారిటీ ఖబ్రస్తాన్ బౌండ్రి వాల్ నిర్మాణానికి నిధులు మంజూర్ చెయ్యాలి



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): ఖబ్రస్తాన్ బౌండ్రి వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అమీర్ అలీ కి వినతి పత్రం అందించారు ఎమ్మెల్సీ అమీర్ అలీ స్పందించి త్వరగా నిధులు మంజూరు చేయడానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మహమ్మద్ సోహెల్, షేక్ మొహమ్మద్, మహమ్మద్ నయీమ్ మహమ్మద్ అవేజ్, మహమ్మద్ సమీ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ఎలక్ట్రికల్ బస్సులు!!

## రోడ్లపైకి రాబోతున్న ఎలక్ట్రికల్ బస్సులు!!

## దసరా పండుగకు స్పెషల్ బస్సులు!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని సంకల్పంతో కొత్తగా 35 ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సులను ప్రవేశపెట్టింది, మొత్తం తెలంగాణలో ఆరు డిపోలో ఈ బస్సులు అందుబాటులో ఉంటాయని ప్రస్తుతం కరీంనగర్ నిజాంబాద్ జిల్లాలలో ఎలక్ట్రికల్ బస్సులు రోడ్లపైకి వచ్చి ప్రయాణికులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి, కాలుష్య నియంత్రణ కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈ నిర?యం తీసుకున్నట్లు



తెలిసింది, జరుగుతున్న కాలుష్యానికి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్న నేపథ్యంలో ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ముందుగా ఆర్టీసీ బస్సులను ప్రవేశపెట్టింది, రాను రాను రాష్ట్రంలో ద్విచక్ర వాహనంతో పాటు ఆటోలు , జీపులు, కార్లు, ఎలక్ట్రికల్ వాహనాలు వస్తాయని దీనివల్ల ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యంగా కాలుష్య నియంత్రణతో పాటు వాహనాలకు ఉపయోగించే డీజిల్ పెట్రోల్ బాధ తప్పుతుందని వాహనదారులు అంటున్నారు, చార్జింగ్ తో నడిచే ఈ వాహనాలను వాహనదారులు ఎంతగానో కష్టపడుతున్నారు, అంతే కాక దసరా పండుగను ద ృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ సత్య నగర్ ఇప్పటినుంచి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు ప్రయాణికులు పండుగ పూట బయలుదేరుతున్న నేపథ్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి అధికారులు తెలిపారు, హైదరాబాద్ ఇమ్లి బస్టాండ్ నుంచి మహబూబ్నగర్, కరీంనగర్, మెదక్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, నల్గొండ, అదిలాబాద్, తదితర ప్రాంతాలకు ప్రత్యేక స్పెషల్ బస్సులను ఆర్థిక అధికారులు కల్పించారు, పండుగ సందరరేగా ప్రయాణికులు ఇప్పటినుంచి పట్టణాన్ని వదిలి పల్లె బాట పట్టినట్లు హైదరాబాదులో ఎక్కడ చూసినా బస్టాండ్లో ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది,

# రుణమాఫీ కాక రోడ్డెక్కిన రైతులు!!

## రుణం తీర్చని రుణమాఫీ!!

## రైతు భరోసా లేదు రుణమాఫీ లేదు!!



నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో రుణమాఫీ సంపూర?ంగా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను మోసానికి గురి చేస్తుందని రైతులు గర్జించి రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు, 2023 ఎన్నికల్లో ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు రెండు లక్షల వరకు కూడా రుణమాఫీ సంపూర?ంగా కాలేదని రెండు లక్షల పైన అప్పు కలిగిన రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నాడు ప్రభుత్వం మాత్రం రెండు లక్షలకు పైపడ్డా అప్పు బ్యాంకులకు రైతులు ముందుగా చెల్లించాలని డిమాండ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని రైతులు



ప్రశ్నిస్తున్నారు, బ్యాంకు అప్పులు చెల్లించలేక రైతులు అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకునే స్థాయికి వచ్చినప్పటికీ ప్రభుత్వం మాత్రం చీమకుట్టినట్లు కావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటివరకు కేవలం 17 వేల కోట్ల రూపాయలను 22 లక్షల మంది రైతులకు మాఫీ చేసినట్లు ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపిస్తుందని ఎక్కడ కూడా రుణమాఫీ రైతులకు ఇంకా కాలేదని రైతులు తమ డిమాండ్ల కోసం రోడ్ల పైన ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు, రుణమాఫీ తో పాటు రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రైతు భరోసా పథకం పై సమీక్ష సమావేశాలు నిర్వహించి మూడు నెలల సమయం గడిచిన ఇప్పటికి రైతు భరోసా నిధులు విడుదల చేయలేదు, పెట్టుబడుల కోసం రైతులు గత వానకాలం సీజన్ లో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి అప్పు చేశారని వానాకాలం చేతికొచ్చి తిరిగి యాసంగి సీజన్ కు రైతులు పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వానాకాలం సంబంధించిన రైతు భరోసా నిధులను ఇప్పటికి విడుదల చేయలేదు, వానాకాలం, యాసంగి రెండు పంటలకు సంబంధించి రైతులకు రైతు భరోసా పథకం కోసం ప్రభుత్వం 20వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుంది కానీ ప్రభుత్వ మాత్రం నిధులు లేక సంక్షేమ పథకాలను సంక్షోభంలో నెట్టివేసిందని రైతులు ఆరోపిస్తున్నారు, రాష్ట్రంలో ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న 80% మంది ప్రజలు పెట్టుబడుల కోసం నాన్న అవస్థలకు గురవుతున్నారు, వెన్నెముక లాంటి రైతన్న పట్ల ప్రభుత్వాలు మాయమాటలతో నట్టేట ముంచుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ఇప్పటికైనా రైతు భరోసా నిధులతో పాటు రుణమాఫీ రెండు లక్షల పై పడ్డ రైతులకు వెంటనే మాకు చేయనని రైతులకు ఎలాంటి డిమాండ్ షరతులు పెట్టకుండా



ఏకకాలంలో ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని లేని పక్షంలో దసరా పండుగ తర్వాత ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ ,బిజెపి పార్టీలు ఉద్యమాలకు ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది, ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీ దసరా వరకు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించింది అంతలోపు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది, ఏం జరుగుతుందో వేచి చూడాలి

## మక్తల్ పాలాస్థిన ప్రజలపై యుద్ధం ఆపాలి పాలాస్థిన పై దాడితో నేటికి ఏడాది

(గౌతమ్ న్యూస్): ఇజ్రాయిల్ అమోస్ యుద్ధానికి నేటితో ఏడాది పూర్తయింది ఈ సందరరేగా పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తెలియజేయాలని పిలుపునిచ్చారు ,అందులో భాగంగా ఈరోజు మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఐఎఫ్టియుజిల్లా ఉపాధ్యక్షులు ఏ,జీ ,భుట్టో పి డి, ఎస్ ,యు ,జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ పాలస్తీనా పై నేటితో సంవత్సరం కావస్తున్నది ఈ యుద్ధంలో దాదాపు 42,000 మంది చనిపోయారు, వారిలో 16,000 మంది చిన్నారులు 6000 మంది పైగా మహిళలు 19,000 మంది పిల్లలు అనాధలు అయ్యారు వెయ్యి మందికి పైగా పిల్లలు దివంగులయ్యారు గాజా స్ట్రీట్ లో ఉంటున్న ప్రజల్లో 90 శాతం మంది నిరాశ్రయులయ్యారు తినడానికి తిండి లేక కట్టుకోవడానికి బట్టలేక ప్రాణాలు అర్చక పట్టుకునే విక్కుబిక్కుమంటూనారు, ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి, స్వఛరేద సంస్థలు దాత ృత్వం పై ఆధారపడి జీవిస్తున్నారు. ఏప్పుడే ఏం జరుగుతుందో తెలియని దిగ్భభరిత, బయనక వాతావరణంలో ఉండే గాజువా స్ట్రీట్ లో ఇప్పుడు ఎటు చూసినా భారీ భవనాల శిథిలాలే ,ఏ క్షణాన ఇటు నుంచి మ ృత్తో వచ్చి పడుతుందో తెలియని మహాస్మాశనం అది, పాలస్తీనా పైన యుద్ధాన్ని ఇజ్రాయిల్ చేపడుతున్న ఆపాలని ఇజ్రాయిల్ కు అండదండగా ఉన్న అమెరికా




సామ్రాజ్యవాదం నశించాలని ఈ యుద్ధంలో సామాన్యులే సమితలవుతున్నారు సామాన్య ప్రజలు చనిపోతున్నారు కావున ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని ఇద్దర్ని ఆపి శాంతిని నెలకొల్పాలని ఈ నిరసన కార్యక్రమాలు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో డి, శ్రీనివాస్,నారాయణ,వై.శ్రీనివాసులు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

# బయ్యారం ఎమ్ పి డి ఓ గా జి. విజయలక్ష్మి



బయ్యారం,(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం ఎమ్ పిడిఓ గా జి.విజయలక్ష్మి తన బాధ్యత లను సోమవారం చేపట్టారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గతంలో సార్వత్రిక ఎన్నికల ముందు ఎమ్ పిడిఓగా శ్రీనివాసరావు విధులు నిర్వహణలో ఆగష్టు మాసంలో ఆనారోగ్యంతో మ ృతిచెందినట్లు తెలిపారు.ఈ స్థానంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న దైవాధీనంనకు జిల్లా అధికారులు ఇంచార్జి ఎమ్ పిడిఓ గా నియమించారు. కొరవి ఎమ్ పిడిఓ విధులు నిర్వహించి బదిలీ పై బయ్యారం వచ్చి,అనివార్య కారణాలతో ఈ నెల 3 వరకు సెలవు పెట్టి ఈ నెల 4న,జిల్లా జెడ్పీ సిఇఓ నర్మధకు రిపోర్ట్ చేసి డ్యూటి లో జాయిన్ అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది,మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరుకు వైఎస్ జగన్.. కూటమి సర్కార్‌కు టెన్షన్: వరుదు కళ్యాణి




విశాఖపట్నం: ఏపీలో వంద రోజుల కూటమి పాలనలో ప్రతీరోజు మహిళల హత్యలు, హత్యాచారాలే జరుగుతున్నాయన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.ఈఇదే సమయంలో పుంగనూరుకు వైఎస్ జగన్ వెళ్తున్నారని తెలిసి హోంమంత్రి అనిత ఈరోజు బాలిక కుటుంబాన్ని పరామర్శించారని చెప్పారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆదివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'పుంగనూరులో ముస్లిం బాలిక హత్య జరిగి వారం రోజులు అవుతున్న ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదు. వైఎస్ జగన్ పుంగనూరు వెళ్తున్నారని తెలియడంతో ఈరోజు మాత్రం హోంమంత్రి అనిత పుంగనూరు వెళ్లి బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. హత్య జరిగిన వారం రోజులు గడిచినా.. ఇన్ని రోజులు చంద్రబాబు, మంత్రులు ఏం చేశారు?. ఆగమేఘాల మీద ఇప్పుడు ఎందుకు వెళ్లారు?. వైఎస్ జగన్ బాలిక కుటుంబాన్ని పరామర్శిస్తున్నారని తెలిసి మంత్రులు రాజకీయం చేస్తున్నారు. హోంమంత్రి అనిత పక్క నియోజకవర్గంలో మైనర్ బాలికను అత్యంత కిరాతకంగా చంపితే ఎందుకు పరామర్శించలేదు. గుడ్లవల్లేరు దారుణ ఘటనలో విద్యార్థులకు ఎందుకు ధైర్యం చెప్పలేకపోయారు. రాష్ట్రంలో కూటమి వంద రోజుల పాలనలో రోజూ మహిళలపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసు వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మహిళల కోసం వైఎస్ జగన్ దిశా చట్టాన్ని, యాప్ ఏర్పాటు చేశారు' అని తెలిపారు.

# కూకట్ పల్లిలో ఏం జరుగుతోంది.. ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు..!



**హైదరాబాద్, :** కొద్ది రోజుల క్రితం కూకట్ పల్లిలోని ఓ అపార్ట్ మెంట్ దగ్గరలోని నిర్మానుష్య ప్రాంతంలో మహిళ మృతదేహం కనిపించింది. మొదటగా సదరు మహిళను అత్యాచారం చేసి హత్య చేసినట్లు భావించారు. అయితే పోలీసులు విచారణలో విస్తుపోయే నిజాలు బయటకొచ్చాయి. ఆ మహిళను మరో మహిళ హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. దీంతో నిందితురాలు ప్రియాంకను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్ కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం కూకట్ పల్లిలోని భాగ్యనగర్ కాలనీ ప్రాంతంలో ప్రియాంక అనే మహిళ ఉంటుంది. ఈమె వ్యభిచారమే వృత్తిగా జీవిస్తోంది. అలాగే ఎల్లమ్మబండాలోని ఎన్టీఆర్ నగర్ లో మంజుల అనే మహిళ నివసిస్తోంది. ఈమె కూడా వ్యభిచారం చేస్తూ జీవిస్తోంది. ఈ క్రమంలో మంజుల, ప్రియాంకకు పరిచయం ఏర్పడింది. ప్రియాంక తను ఉంటున్న ఇంటి వద్ద భద్రత లేదని.. తన చెవి కమ్మలు, పలు వెండి ఆభరణాలను మంజులకు ఇచ్చి దాచమని చెప్పింది. దీంతో మంజుల వాటిని తీసుకెళ్లింది. కొద్ది రోజుల తర్వాత ప్రియాంక తన చెవి కమ్మలు, వెండి ఆభరణాలు తిరిగి ఇవ్వాలని కోరింది. అయితే మంజుల వాటిని ఇచ్చేందుకు ఒప్పుకోలేదు. చివరికి ప్రియాంక స్థానికంగా ఉన్నవారితో మంజులను బెదిరించింది. దీంతో మంజుల ఆభరణాలు తిరిగి ప్రియాంకకు ఇచ్చేసింది. ప్రియాంకపై పగ పెంచుకున్న మంజుల మంచిగా ఉన్నట్లు యాక్టింగ్ చేసింది. ప్రియాంకకు మద్యం తాగించి లోధా అపార్ట్ మెంట్ ముందు ఉన్న ఉదాసీన్ మఠ వద్ద ఖాలీ స్థలంలోకి తీసుకెళ్లింది. మంజుల ప్రియాంక గొంతు కోసి హత్య చేసింది. అత్యాచారం చేసి హత్య చేసినట్లు నమ్మించాలని.. ప్రియాంక బట్టలు చింపేసింది. మృతదేహాన్ని నగ్నంగా ఉంచి వెళ్లిపోయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా మంజులను అదుపులోకి తీసుకుని విచారించగా.. హత్య చేసినట్లు ఒప్పుకుంది. నిజామాబాద్? జిల్లా బోధన్? మండలం అమ్రాబాద్ కు చెందిన ప్రియాంకకు పెళ్లయింది. ఆమె ఒక కూతురు కూడా ఉంది. అయితే భర్తతో విడిపోయి.. బిడ్డను వదిలి 2 నెలల క్రితం హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్..!




**హైదరాబాద్, :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రపంచంతో పోటీ పడే విధంగా రూపొందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం ప్రజా భవన్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పై ఆయన సమావేశం నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తామని భట్టి తెలిపారు. ఒక్కో స్కూల్ 20 నుంచి 25 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ఆంగ్ల మద్యమం 12 వ తరగతి వరకు అందుబాటులో ఉంటుందని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఓన్ బిల్డింగ్స్ లేవన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. దేశ చరిత్రలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూల్ మోడల్ గా ఉండనున్నాయని వివరించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పారు. దశల వారిగా వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 20 నుంచి 22 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించినున్నట్లు వివరించారు. ఆయా నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నట్లు వెల్లడించనున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు దసరాకు ముందే భూమి పూజ చేస్తామని ప్రకటించారు. బడ్జెట్ లో గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని భట్టి వివరించారు. తెలంగాణలో 1023 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని, 663 స్కూళ్లకు సొంత భవనాలు లేవని తెలిపారు. కాగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ ఏడాది రూ.5 వేల కోట్లు నిధులు ఖర్చు చేస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఆ సమయంలో కానుకలు ఇవ్వకండి: టీటీడీ



**అమరావతి,:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టీటీడీ కోరింది. భక్తులు అందించే కానుకలు టీటీడీకి చేరవని, కానుకలతో టీటీడీకి ఎలాంటి సంబంధమూ లేదని తెలిపింది. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గొడుగులు అక్టోబరు 7న తిరుమలకు చేరుకుంటాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు శనివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు హంస వాహనంపై వీణ ధరించి సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

# బాధ్యతలు నేర్పే ఘుగర




ప్రాచీన కాలం నుంచి మొదలుకొని నేటి వరకు గజ్జెలు (మువ్వలు) మన జీవన విధానంలో ఎనలేని మనుగడను కొనసాగిస్తున్నాయి. పశుపక్ష్యాదులు మొదలుకొని, పసిపాప ప్రాయం నుంచి వృద్ధ్యాప్యం దాకా మువ్వలతో వున్న అనుబంధం విడదీయలేనిది. కోడిపుంజు కాళ్ల నుంచి... లేగ దూడ మెడ వరకు పసిపాపగా వేసే మొదటి అడుగు నుంచి.. భర్తతో వేసే చివరి అడుగు వరకు బంజార ప్రజల జీవితంలో మువ్వ/ గజ్జెలకు ఉన్న ప్రాముఖ్యత వైవిధ్యమైనది.

ఛమ్మ్య ఘుగర పేరి... ఛమ్మ్ ఛమ్మ్ నాచుకన్
ఝూంజరియ పేరి.. జవాని ఉమర్ ఆయికన్
గోళ్ ఘుగర పేరి.. గోల్ మాల్ న వేణోకన్...
తీని రంగీర్ ఘుగర ఛూట్ చాలే...
మారే వీరణారీ సోపతి ఛూట్ చాలీ...
వాక్డీర్ బంధమేతి భందీ చాలీ...
ఓ ఘుగర మార్ బేటీ బేటార్ ఖుణ్ ఖుతియ మ బోలే కన్ మురిసి చాలీ..

ఛమక్య ఘుగర, ఝూంజరియ, గోళ్ ఘుగర, వాంక్డి ఇలా బాల్య దశ నుంచి యవ్వన దశ, కౌమర దశ, వృద్యాప్యం దాకా బంజార ఛోరీకి గజ్జలతో ఉన్న అనుబంధం విడదీయరానిది. బాల్య దశలో తండ్రి తన కూతురు ఛమక్య ఘుగరతో చేసే సవ్వడిని వింటూ మురిసిపోతాడు. తన బాధ గాధలను మరిచిపోయేలా తన కూతురిని... నాఛ్ బాయి నాఛ్ అంటూ పాట పాడుతూ ఆ మువ్వలు మరింత గా సవ్వడి చేసేలా ప్రోత్సహిస్తాడు. యవ్వన దశ ఆరంభంలో తన జీవితంలో చోటు చేసుకునే మార్పులకు, బాధ్యతలకు భయపడకుండా శరీర పరిపక్వతకు మునుపే మానసిక పరిపక్వతకు సంసిద్ధపరుస్తూ తల్లీ తన కూతురికి ఇచ్చే కానుకే 'ఝూంజరియ' ఈ గజ్జెలు పూర్తిగా లోహంతో తయారు చేయబడి ఉంటాయి. లేత కాళ్లకు నొప్పిని, బొబ్బలను పరిచయం చేస్తాయి. అసౌకర్యంగానూ అనిపిస్తాయి. వాటన్నింటిని ఓర్చుకోవడం వల్ల ఊహించని మార్పులు మన జీవితంలో చోటు చేసుకున్నప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ఎలా నడుచుకోవాలి అనే అనుభవ పాఠాలను ఈ ఝూంజరియ నేర్పిస్తాయి. కౌమర దశలో కానుకగా అందించే గోళ్ ఘుగర బంజార(ఛోరీ) అమ్మాయికి ఉద్వేగ పూరితమైన బహుమతిగా భావించబడతాయి. ఎందుకనగా అన్నదమ్ములు ప్రేమతో ఒక్కో గజ్జను తాడు సహాయంతో ప్రేమగా అల్లి తమ అక్క/ చెల్లికి 'గోళ్ ఘుగర'తో పాటు ఇంటి పరువు, ప్రతిష్టను బాధ్యతగా అందిస్తారు. కౌమర దశలో ఉన్న తనపై తమ ఇంటి పరువు ప్రతిష్టలు ఆధారపడి ఉన్నాయని అంతటి బరువైన గోళ్ ఘుగరను తాను ధరించి సత్ప్రవర్తనతో మెలుగుతూ మంచి పేరును తెచ్చుకోవాలని, ప్రేమతో కూడిన బాధ్యతను తన అన్నదమ్ముల చేతుల మీదుగా గోళ్ ఘుగర రూపంలో ఆనందంగా అందిపుచ్చుకుంటుంది. ఈ గోళ్ ఘుగరలు చాలా బరువుగా ఉంటాయి. తాను వేసే ప్రతి అడుగులో తనపై ఉన్న బాధ్యతను గుర్తుచేస్తూ ఉంటాయి. తన పెళ్లి సమయంలో తనను అత్తగారి ఇంటికి అప్పజెప్పే ముందు తనపై నమ్మకం ఉంచి తల్లిదండ్రుల గౌరవ మర్యాదలను తనకు అప్పగించినందుకు గాను తన పుట్టింటి వారు ఆశించినట్లుగా పుట్టింటి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించకుండా నడుచుకొని ఆ బాధ్యతలను తిరిగి గోళ్ ఘుగర్ రూపంలో అన్నదమ్ములకు అందిస్తుంది. ప్రతి ఆడపిల్ల జీవితంలో అత్యుత్తమమైన ఘట్టం పెళ్లి. ఈ సమయంలో అన్నదమ్ములు తమ సోదరి తమ ఇంటి పరువు ప్రతిష్టలను బాధ్యతగా కాపాడిందని గుర్తించి ఆ గోళ్ ఘుగరను ఎంతో భావోద్వేగంతో ఏడుస్తూ విప్పుతారు. ఈ సందర్భంగా పెళ్లికూతురు జీవితకాలం తాను వారికి సోదరిగానే ఉంటానని, తనకు ఆ గోళ్ ఘుగర బరువుగా లేవని. తనను పరాయి ఇంటికి పంపించకూడదని తన కుటుంబంతో ఉన్న అనుబంధంలో వచ్చే మార్పులను తాను స్వాగతించనని, తనను వారి ప్రేమానురాగాలకు దూరంగా పంపించకూడదని, అంతటి మధురమైన అనుబంధాన్ని విడదీయకూడదని ఏడుస్తూ తన భావాలను పాట (ఢావ్లో) రూపంలో వ్యక్తపరుస్తుంది. అన్నదమ్ములు ఘుగర విడిపించగా తనకు కాబోయే భర్త 'వాంక్డి'ని (ఇసుక రేణువుల్లాంటి చిన్న చిన్న మువ్వలు అమర్చబడి లోహంతో తయారు చేయబడినది) పెళ్లి కూతురు కాళ్లకు ఎక్కిస్తారు. ఈ వాంక్డిని తిరిగి తన భర్త మరణం తరువాతనే తొలగిస్తారు. వాంక్డి ని స్వీకరించిన తాను అత్తింటి గౌరవ మర్యాదలను అనుగుణంగా అత్తింటి బాధ్యతలను స్వీకరించినట్లుగా భావిస్తుంది. ఛమక్య ఘుగర, ఝూంజరియ, గోళ్ ఘుగర తన మానసిక పరిపక్వతకు అర్థవంతమైన నడవడికకు ప్రోత్సహించడం ద్వారా తాను తన పుట్టింటి గౌరవ మర్యాదలను కాపాడటంలో గడించిన అనుభవాల ఆధారంగా తన మెట్టినింటి పరువు ప్రతిష్టలను కాపాడాల్సిందిగా... ఆ బాధ్యతలను అనుక్షణం గుర్తుంచుకునే లాగా ఘుగరను పెళ్లికూతురు (నవ్లేరి)కి తన వేషధారణలో భాగం చేస్తూ గ్గుంగ్టో, టోప్లీ, కాళీ, ఖయ్యు, తాక్లీ, పెట్టిలలో మువ్వలను అమర్చుతారు. కొత్త జీవితాన్ని స్వాగతిస్తూ పెళ్లికూతురు (నవ్లేరీ) వాటి బరువును ఆనందంగా ఆస్వాదిస్తుంది. అనుక్షణం తన అత్తింటి కట్టుబాట్లను గుర్తు చేసుకుంటూ వాటికి అనుగుణంగా సక్రమంగా నడుచుకుంటూ తాను అడుగులు వేసినప్పుడు మొదలైన మువ్వల సవ్వడి తన పిల్లల చేతిలో (ఖుణ్ ఖుణియ) గిలకగా మారి చేస్తున్న సవ్వడిని వింటూ ఆనందంగా తన జీవితంలో మువ్వలు/( గజ్జెల)కు ఉన్న అనుబంధం విడదీయలేనిది అనే విషయాన్ని గ్రహిస్తుంది. బంజార ఛోరీ...

# ఎదుటి మనిషికి చెప్పేటందుకే





నీతులు, ధర్మాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఏదైనా సరే ఇతరులకు చెప్పటానికి, బోధించటానికి ఉంటాయి. తాము ఆచరించటం ప్రారంభించ గానే చాలా కష్టంగా మారతాయి. అందుకే మన సినీ కవి ఏనాడో చెప్పాడు 'ఎదుటి మనిషికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయి' అని. మనకో ఉటంకింపూ ఉంది. హరిదాసుగారు, వారి కథా సందర్భంగా ఉల్లి తినడం వల్ల కలిగే అనర్థాలను ఏకరువు పెట్టి దానిని విసర్జించాలని చెప్పాడట. ఇంటికి వెళ్ళి భోజనం చేస్తున్నపుడు భార్య ఉల్లి లేకుండా చేసిన పాకాన్నీ వడ్డిస్తే, ఇదేమిటీ? అని ప్రశ్నించి, ఓసి పిచ్చిదానా! ఉల్లి గురించి ప్రేక్షకులకు చెప్పానే కానీ, నాకు వద్దన్నానా? అని తిట్టి పారేశాడని చెప్పుకుంటాం మనం. అంటే చెప్పడానికి ఎన్నయినా చెబుతాం. అవన్నీ మన కోసం కాదని అర్థం. ఇప్పుడు నాయకుల మాటలు, బాబాలు, ప్రవచనకారులు మాట్లాడుతున్న మాటలు, బోధనలు విన్నపుడు హరిదాసుగారు గుర్తుకు రాక మానదు. మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేక పోవడం అనేది మనల్ని పట్టి పీడిస్తున్న పెద్ద జాడ్యం. విన్న వన్నీ చాలా బాగా అనిపిస్తాయి. చెబుతున్న వాళ్లు గొప్పవాళ్లుగా కీర్తించబడతారు. కానీ అసలు ఆచరణకు వచ్చే సరికి చేతులెత్తేస్తారు. ఇదీ మన బోధకుల వరుస. ఒకసారి మహాత్మాగాంధీ గారిని వారి అనుచరులు ఇలా దీన్ని ఆచరించటం సాధ్యమవుతుందా? అని అడిగారట. అప్పుడు గాంధీ ఏమన్నాడంటే, నేను పది రోజుల తర్వాత చెబుతానని చెప్పి తాను ఆ పదిరోజులు ఆచరించి సాధ్యమేనని తెలుసుకుని అడిగిన వారికి చెప్పాడని ప్రతీతి. ఇప్పుడలా ఎవరున్నారు! మాటలు కోటలు దాటుతాయి. చేతలు గడపలు దాటవు అన్నట్లు గానే సాగుతున్నది. ఈ మధ్య మనం చాలా ఇష్టంగా సోషల్ మీడియాలో వింటున్న ప్రబోధాలు.. ముఖ్యంగా ఈష ఫౌండేషన్ అధినాయకుడు జగ్గీ వాసుదేవ్ ఆలోచనలూ, వివరణలు, బోధనలు చాలా మందిని ఆకట్టుకుంటున్నాయి. ఆయన తమిళనాడులో పెద్ద ఆశ్రమం, శిష్య బృందం, దాని నిర్వహణ చాలా పెద్ద వ్యవస్థనే ఉంటుంది. డ్యాన్సులు, పాటలు, మాటలు, క్షేత్ర పర్యటనలూ, ప్రకృతి ఆస్వాదనలు, ఇన్నీ అన్నీ కావు, పెద్ద ఫాలోయింగ్ ఉన్న గురువర్యులు ఆయన. అయితే ఇటీవల ఒక రిటైర్డ్ ప్రొఫెసర్ కామరాజు మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ను వేసారు. అదేమంటే తన ఇద్దరు కుమార్తెలను ఈష ఫౌండేషన్ నుండి విడిపించాలని హైకోర్టును కోరారు. ఈ కేసు విచారణను చేపట్టిన హైకోర్టు, సద్గురు జగ్గీ వాసుదేవ్ ఒక ప్రక్క తన కుమార్తెకు చక్కగా పెళ్లి చేసి, జీవితంలో స్థిరపడేట్లు చేసి, మరో ప్రక్క ఇతర యువతులను ఐహిక జీవితాన్ని వొదిలి యోగా కేంద్రాల్లో సన్యాసినులుగా బతికే విధంగా ఎందుకు ప్రోత్సహిస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. తన కూతుళ్ళను ఫౌండేషన్ మాయలో పడేసి ఆశ్రమానికి బంధీలుగా చేశారని తండ్రి ఆవేదనకు కోర్టు జగ్గీని అలా ప్రశ్నించింది. 'ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నామని భావిస్తున్న మీకు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం పాపంగా కనపడటంలేదా?' అని ధర్మాసనం ఆ ఇద్దరు కుమార్తెలనూ ప్రశ్నించింది. ఇదీ మన 'సద్గురు' ఆచరణ! విచారణ చేస్తున్నా చివరికి కోర్టు ఏం చేస్తుంది అనేది. ఆయన ప్రభావ పలుకుబడిల మీద ఎలా పరిణమిస్తుందనేది వేరే విషయం. ఇక్కడే ఇంకో ప్రస్థావన చూడవచ్చు. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్లో సనాతన ధర్మాచరణ కోసం బయలు దేరిన పవన్ కళ్యాణ్ మాటలే ఎలా మారాయో గమనించవచ్చు. 'నేను బలమైన సనాతన ధర్మాన్ని ఆచరించే వాడిని, దాన్ని కాపాడటానికి కృషి చేస్తాను' అని ప్రకటించాడు. అంతకు ముందు ఓ ఇంటర్వ్యూలో ఇదే పవన్ 'గోమాంసం గురించి ఇపుడు ఇంత గొడవ జరుగుతోంది. నాకు ఆకలివేసి, వేరే దారిలేక పోతే, బీఫ్ తినాల్సి వస్తే తిని ముందుకు పోతాను' అని కుండబద్దలు కొట్టారు. మన చాగంటివారు చేసిన ఒక బోధనలో ఏమన్నారంటే, 'భార్యకు విడాకులు ఇవ్వటం, దంపతులు విడిపోవటం అనే మాట సనాతన ధర్మంలో లేనే లేదని చెప్పారు. ఒకవేళ పొరపాట్లు ఏమైనా చేసినా ఉద్ధరించి మళ్లీ తన ప్రక్కకు తెచ్చుకోవడమే చేయాలి గౌతమునిలా' అని ప్రవచించారు. ఇది ఆయనకు వర్తిస్తుందా? అని మాత్రం ప్రశ్నించకండి. నిజంగా ధర్మాన్ని ఆచరించాలని వీరికి ఉందా? సనాతనధర్మం అనే ఒక భావాన్ని పట్టుకుని రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవటం తప్ప. సమధర్మ పాటింపే నేటి కాల ధర్మము. అందరినీ సమంగా చూడాలనేదే అందరూ పాటించాల్సిన ధర్మం. శాశ్వతమైన నీతులు, ధర్మాలు, ఆచరణలు ఉండవు. కాలాన్ని బట్టి ఆచారాలు, నీతులు మారతాయి. అట్లాంటిది, తిరిగి వెనక్కి వెళతామని ఎవరు చెప్పినా అది వాస్తవం కాదని అర్థం చేసుకావాలి. ఎదుటి వాళ్లకు చెప్పటానికే అన్ని విషయాలూ ఉన్నాయని సద్గురులు నిరూపించారు. ఆ అపర సనాతన ధర్మాలూ నిరూపిస్తున్నాయి. వినేవాళ్లంగా మనమంతా అప్రమత్తంగా ఉండాలి మరి!

# ఓటుకే భద్రత లేదు!

## ఎన్నికొచ్చిన ప్రతిసారీ తప్పని నమోదు
## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్
## సెప్టెంబర్ 30 నుంచి కొత్త ఓటర్ల నమోదు
## శాశ్వత జాబితా రూపకల్పనకు డిమాండ్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల తంతు ప్రహసనంలా మారింది. ఈ జాబితాలో పేరు ఉండాలంటే ప్రతిసారి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చెబుతుండడం అందరికీ ఇబ్బంది అవుతోంది. వచ్చే ఏడాది మార్చి నెలలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, గతంలో ఓటుహక్కు వినియోగించుకున్న పట్టభద్రుల జాబితా లేదని, మళ్లీ కొత్తగా నమోదుకు చర్యలు చేపట్టింది.

కొరిటెపాడు(గుంటూరు): ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని అర్హులైన పట్టభద్రులంతా సెప్టెంబర్ 30వ తేదీ నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తమ ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ ఎన్నికలు జరిగే ప్రతిసారీ ఇలా ఓటు హక్కు నమోదు చేసుకోవాలంటే ఎలా అంటూ ఓటర్లు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోయినా.. పట్టభద్రులైతే చాలు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్సీకి పోటీ చేసే అభ్యర్థికి తొలి, ద్వితీయ, తృతీయ ప్రాధాన్య ఓట్ల ద్వారా కనీసం 50 శాతంపై అనుకూలంగా పడితేనే విజయం వరిస్తుంది.

### 3 లక్షలు దాటే అవకాశం

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 2019 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2,48,799 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో కేవలం 1,14,325 (45.79 శాతం) మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మార్చి 2025లో జరిగే పట్టభద్రుల ఎన్నికలకు సుమారు 3 లక్షల మందికిపైగా నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

### నమోదు నిబంధనలు ఇవీ..

' ఈ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల పరిధిలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసినవారు మళ్లీ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.' ఫాం 18 వినియోగించుకుని దరఖాస్తు అందించాలి. ' సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉంది. ' ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు నేరుగా ఇంటి చిరునామాకు వచ్చి ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ' ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి పరిశీలనా ఉండదు. ' ఫాం 18లో వివరాలను తొలుత పూరించాలి. ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ నకలు, నివాస ధ్రువపత్రం సెట్‌గా చేసి మండల తహసీల్దార్, గ్రామ సచివాలయం, మీ సేవా కేంద్రాల్లో అందించవచ్చు.

### హక్కులను హరించినట్టే..

పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్న ప్రతిసారీ ఓటు నమోదు చేయించుకోమనడం సరికాదు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వడమంటే ప్రజల హక్కులను హరించినట్లే. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వేసిన వారిని కొత్తగా నమోదు నుంచి మినహాయించాలి. – తూము వెంకటేశ్వరరెడ్డి, బీకాం, గుంటూరు

### పునరాలోచన అవసరం

పట్టభద్రుల ఓటు నమోదును గ్రామ సచివాలయాల్లో చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఓటు నమోదు పట్టభద్రులను అనుమానించడమేనని భావిస్తున్నాం. దీనిపై ఎన్నికల కమిషన్ పునరాలోచన చేయాలి.





# ఒత్తిడిలో హర్మన్ సేన

పాకిస్థాన్‌తో పోరు

మహిళల వరల్డ్ కప్

భారత్ %ళ% పాకిస్థాన్, మధ్యాహ్నం 3.30 నుంచి

స్కాట్లాండ్ %ళ% వెస్టిండీస్, రాత్రి 7.30 నుంచి

స్టార్ నెట్‌వర్క్, డిస్నీ హాట్‌స్టార్‌లో

సెమీస్ చేరాలంటే..

టైటిల్ ఫేవరెట్‌గా బరిలో దిగిన భారత్‌కు తొలి మ్యాచ్ ఓటమి చిక్కులు తెచ్చి పెట్టింది. సెమీస్ స్థానాన్నే ప్రమాదంలో పడేసింది. గ్రూపు నుంచి రెండు జట్లే నాకౌట్‌కు క్వాలిఫై కానున్న నేపథ్యంలో..మనోళ్లు ఇకపై చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం ఇవ్వకూడదు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఆసియా కప్ చాంపియన్స్ శ్రీలంకతో కూడిన ఈ గ్రూప్ 'ఎ'లో టీమిండియా..పాకిస్థాన్‌తోపాటు మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో తప్పకుండా నెగ్గాల్సిందే. విజయాలు సాధించడం ఎంత ముఖ్యమో.. రన్‌రేట్ (-2.900)ను పెంచుకోవడం కూడా అంతే ముఖ్యం.

దుబాయ్: ఈసారి ఐసీసీ ట్రోఫీ పట్టేయాలన్న పట్టుదలతో బరిలో దిగిన భారత జట్టుకు తొలి మ్యాచ్‌లో చుక్కెదురైంది. దాంతో టీ20 వరల్డ్ కప్‌లో..గ్రూపులో మిగిలిన మూడు మ్యాచ్‌లూ మనోళ్లకు చావోరేవోగా మారాయి. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే పోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఢీకొననుంది. చక్కటి ఫామ్‌లో ఉన్న బ్యాటర్లు, బౌలర్లు న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో తేలిపోవడం ఆశ్చర్యపరిచింది. రెండు విభాగాలూ ఏమాత్రం ప్రభావం చూకపోవడంతో..కివీస్ చేతిలో ఏకంగా 58 పరుగులతో ఓటమిపాలైంది. దీంతో భారత జట్టు రన్‌రేట్ దారుణంగా మారింది. ఇప్పుడిక తీవ్ర ఒత్తిడిలో పడిన హర్మన్‌ప్రీత్ సేన..పాకిస్థాన్‌ను ఎలా ఎదుర్కొంటుందనేది కీలకం. మరోవైపు తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై 31 పరుగులతో నెగ్గిన పాకిస్థాన్‌లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది. అయితే పొట్టి వరల్డ్ కప్‌తోపాటు ఓవరాల్‌గా టీ20లలో పాకిస్థాన్‌పై తిరుగులేని ఆధిపత్యం ఉండడం భారత్‌కు సానుకూలాంశం. పాక్‌తో మ్యాచ్‌కు జట్టు కూర్పులో మార్పులు తప్పవు. కివీసతో అరుంధతి రెడ్డిని అదనపు పేసర్‌గా తీసుకున్నారు. దీంతో సాధారణంగా నాలుగో నెంబర్‌లో అద్భుతంగా ఆడే హర్మన్‌ప్రీత్..బ్యాటింగ్ ఆర్డర్ మార్పుతో తేలిపోయింది. తొలి మ్యాచ్‌లో ముగ్గురు పేసర్లతో ఆడడంతో..స్పిన్నర్ రాధా యాదవ్‌ను పక్కన బెట్టాల్సి వచ్చింది. 13 మ్యాచ్‌ల్లో 22 వికెట్లతో టీ20లలో విజయవంతమైన బౌలర్‌గా నిలిచిన రాధ..న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో లేకపోవడం భారతపై ఎంతో ప్రభావం చూపింది.

జట్లు

భారత్: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), మంధాన, షఫాలీ, దీసింగ్‌ప్తిశర్మ, జెమీమా, రిచా (కీపర్), యాస్తిక, వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా, హేమలత, ఆశ, రాధా యాదవ్, శ్రేయాంక, సజన

పాకిస్థాన్: ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావెద్, మునీబా అలీ (కీపర్), నష్రా సంధూ, నిదా దర్, ఒమైమా సోహైల్, సదఫ్ షమాస్, సదియా ఇక్బాల్, సిద్రా అమిన్, అరూబ్ షా, తస్మియా రూబా, తుబా హసన్



# కుర్రాళ్లకు సువర్ణావకాశం

బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్

రాత్రి. 7 గం నుంచి, జియో సినిమాలో

మయాంక్, హర్షిత్, నితీశ్‌లపై దృష్టి

జోష్‌లో యువ భారత్

గాయంతో దూబే దూరం




గ్వాలియర్: ఐపీఎల్ సంచలనం, నిలకడగా గంటకు 150కి.మీ వేగంతో బంతులు విసిరే స్పీడ్‌గన్ మయాంక్ యాదవ్ ముంగిట అద్భుత అవకాశం. మరో పేసర్ హర్షిత్ రాణాతో పాటు ఆంధ్రకు చెందిన యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డి తమ ప్రతిభను నిరూపించుకునేందుకు తగిన వేదిక లభించినట్టే. టీ20 వరల్డ్ చాంపియన్ అయ్యాక సీనియర్లు లేకుండానే భారత్ బరిలోకి దిగుతోంది. సూ ర్యకుమార్ నేతృత్వంలోని ఈ టీమ్ ఆదివారం నుం చే బంగ్లాతో సిరీసను ఆరంభించనుంది. అందివచ్చి న చాన్స్‌ను ఒడిసిపట్టుకుని జాతీయ జట్టులో స్థా నం సుస్థిరం చేసుకోవాలనే ఆలోచనలో కుర్రాళ్లున్నా రు. అటు టెస్టు సిరీసను 0-2తో కోల్పోయిన పర్యాటక బంగ్లా జట్టు పొట్టి ఫార్మాట్‌లో సత్తా చూపాలనుకుంటోంది. అనుభవంలేని ఆతిథ్య జట్టును దెబ్బతీసి సిరీస్ దక్కించుకోవాలనే ఆలోచనలో ఉంది. దూబే స్థానంలో తిలక్: బంగ్లాతో సిరీస్ ఆరంభానికి ముందే జట్టుకు ఝలక్ తగిలింది. ఆల్‌రౌండర్ శివమ్ దూబే వెన్నునొప్పితో వైదొలిగాడు. అతడి స్థానంలో మరో తెలుగు క్రికెటర్ తిలక్ వర్మను ఎంపిక చేయగా.. ఆదివారం ఉదయం అతను జట్టుతో చేరనున్నాడు. అయితే తిలక్‌ను నేరుగా తుది జట్టులో ఎంపిక చేస్తారా? లేక మరో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్‌తో అరంగేట్రం చేయిస్తారా? వేచి చూడాల్సిందే. ఇక ఈ ఏడాది ఐపీఎల్‌లో బుల్లెట్ వేగంతో బంతులను సంధించిన మయాంక్ యాదవ్‌ను అంత సులువుగా మర్చిపోలేరు. కానీ గాయంతో అతడు కొన్ని మ్యాచ్‌లకే పరిమితం కావాల్సివచ్చింది. ఇప్పుడు బంగ్లాతో సిరీస్ అతడి ఫిట్‌నెస్ సామర్థ్యాన్ని చాటిచెప్పనుంది. షకీబ్ లేకుండానే..: బంగ్లా జట్టు ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ లేకుండానే ఇక టీ20లు ఆడాల్సి ఉంది. తాజా టీమ్‌లో ఎక్కువ మంది టెస్టు సిరీసలో ఆడని ప్లేయర్లే ఉండడంతో వారిపై ఎలాంటి ఒత్తిడి ఉండబోదు. 14 నెలల తర్వాత పొట్టి ఫార్మాట్‌లో స్పిన్నర్ మిరాజ్ ఆడనున్నాడు. బ్యాటింగ్‌లో కెప్టెన్ షంటో, లిట్టన్ దాస్ కీలకం కానున్నారు.

తుది జట్లు: (అంచనా)

భారత్: సంజూ శాంసన్, అభిషేక్, సూర్యకుమార్ (కెప్టెన్), పరాగ్, తిలక్/నితీశ్ కుమార్, హార్దిక్, రింకూ సింగ్, సుందర్, బిష్ణోయ్, మయాంక్, అర్ష్‌దీప్ సింగ్.

బంగ్లాదేశ్: లిట్టన్, పర్వేజ్, తన్జీద్ హసన్, షంటో (కెప్టెన్), మిరాజ్, తౌహీద్ హ్రిదయ్, మహ్మదుల్లా, రిషాద్ హొస్సేన్, తన్జీమ్ హసన్, టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్.

14 ఏళ్ల తర్వాత గ్వాలియర్‌లో ఆట

వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ సాధించిన ప్లేయర్‌గా సచిలో చరిత్ర సృష్టించిన విషయం అభిమానులకు గుర్తుండే ఉంటుంది.న్ 2010 అతడా రికార్డు సాధించింది గ్వాలియర్ మైదానంలోనే.. అయితే అప్పటి నుంచి నేటి వరకు అంటే 14 ఏళ్ల పాటు ఈ సిటీలో మరో అంతర్జాతీయ మ్యాచ్ జరగకపోవడం గమనార్హం. తాజాగా ఇక్కడ మాధవ్‌రావ్ సింధియా పేరిట మరో స్టేడియాన్ని నిర్మించారు. నేడు బంగ్లాతో జరిగే టీ20 మ్యాచ్‌తో ఈ మైదానం అంతర్జాతీయ క్రికెట్‌కు మొదటిసారి ఆతిథ్యం ఇవ్వబోతోంది.

# వరల్డ్‌కప్ ఫైనల్లో పంత్ మాస్టర్ ప్లాన్..
## అలా మేము గెలిచాం: రోహిత్ శర్మ





టీ20 ప్రపంచకప్-2024 ఫైనల్లో రిషభ్ పంత్ వేసిన మాస్టర్ ప్లాన్‌ను కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. మోకాలి గాయం పేరిట పంత్ ఆలస్యం చేయడం వల్ల సౌతాఫ్రికాను దెబ్బకొట్టగలిగామని పేర్కొన్నాడు. అయితే, తాము చాంపియన్లుగా నిలవడానికి ఇదొక్కటే కారణం కాదని.. సమిష్టి ప్రదర్శనతో ట్రోఫీ గెలిచామని తెలిపాడు.

ఏడు పరుగుల స్వల్ప తేడాతో ఓడించి

కాగా ఈ ఏడాది జరిగిన టీ20 వరల్డ్‌కప్ సందర్భంగా భారత క్రికెట్ జట్టు పదకొండేళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన విషయం తెలిసిందే. అమెరికా- వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన ఈ ఐసీసీ టోర్నీలో జయభేరి మోగించింది. తుదిపోరులో సౌతాఫ్రికాను ఏడు పరుగుల స్వల్ప తేడాతో ఓడించి టైటిల్ గెలిచింది. అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం టీమిండియా వన్డే, టెస్టు జట్ల కెప్టెన్‌గా కొనసాగుతున్న రోహిత్.. ఇటీవల స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌ను 2-0తో గెలిచాడు. తదుపరి న్యూజిలాండ్‌తో టెస్టులతో బిజీ కానున్నాడు.

తన తెలివితేటల్ని చక్కగా అమలు చేశాడు

ఈ క్రమంలో రోహిత్ శర్మ కపిల్ శర్మ షోకు హాజరైన వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా వరల్డ్‌కప్ ఫైనల్ నాటి ఆసక్తికర విశేషాలను పంచుకున్నాడు. "అప్పటికి సౌతాఫ్రికా విజయానికి 30 బంతుల్లో 30 పరుగులు మాత్రమే చేయాల్సిన పటిష్ట స్థితిలో ఉంది. అంతకంటే కాస్త ముందు మాకు చిన్న విరామం దొరికింది. అప్పుడే పంత్ తన తెలివితేటల్ని చక్కగా అమలు చేశాడు. అతడి మోకాలికి గాయమైనట్లుగా కనిపించాడు. ఫిజియోథెరపిస్టులు వచ్చి అతడి మోకాలికి కట్టుకట్టారు. నిజానికి అప్పుడు సౌతాఫ్రికా మంచి రిథమ్‌లో ఉంది. త్వరత్వరగా బ్యాటింగ్ ముగించేయాలని చూసింది. అయితే, పంత్ చేసిన పనివల్ల సౌతాఫ్రికా మొమెంటమ్ కాస్త నెమ్మదించేలా చేయగలిగాం. వారి ఊపును కాస్త నిలువరించగలిగాం. ఆ సమయంలో బంతిని దబాదబా బాదేయాలని కాచుకుని ఉన్నారు బ్యాటర్లు. అయితే, పంత్ వల్ల వారి రిథమ్‌ను మేము బ్రేక్ చేయగలిగాం.

పంత్ అకస్మాత్తుగా కింద పడిపోయాడు

నేను ఫీల్డింగ్ సెట్.. చేస్తూ బౌలర్లతో మాట్లాడుతున్న సమయంలో పంత్ అకస్మాత్తుగా కింద పడిపోవడం గమనించాను. ఫిజియోథెరపిస్ట్ వచ్చి చికిత్స చేశారు. మ్యాచ్ త్వరగా మొదలుపెట్టాలని క్లాసెన్ చూస్తున్న సమయంలో ఇలాంటి ఘటన వారిని ఇబ్బంది పెట్టి ఉండవచ్చు. అయినా, మేము గెలవడానికి ఇదొక్కటే ప్రధాన కారణం అని చెప్పను. అయితే, విజయానికి దారితీసిన పరిస్థితుల్లో ఇదొకటి. పంత్ సాబ్ మైదానంలో ఇలా తన స్మార్ట్‌నెస్ చూపిస్తూ.. మాకు మేలు చేస్తూ ఉంటాడు" అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. పంత్ వల్ల జరిగిన ఆలస్యానికి జరిమానా ఎదుర్కోవడానికి కూడా తాము రిస్క్ చేసినట్లు తెలిపాడు.

పాండ్యా చేసిన అద్భుతం

కాగా సౌతాఫ్రికా విజయానికి 30 పరుగుల దూరంలో ఉన్నపుడు విధ్వంసకర వీరులు హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లలో ర్ క్రీజుఉన్నారు. అయితే, హార్దిక్ పాండ్యా పదిహేడో ఓవర్లో తొలి బంతికి క్లాసెన్(52)ను వెనక్కి పంపడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. ఇక ఆఖరి ఓవర్లోనూ హార్దిక్ అద్భుతం చేశాడు. మిల్లర్(21)తో పాటు టెయిలెండర్లు కగిసో రబడ(3), అన్రిచ్ నోర్జే(1)లను అవుట్ చేసి భారత్‌ను గెలుపుతీరాలకు చేర్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తొమ్మిది పరుగులకే పరిమితం కాగా.. పంత్ డకౌట్ అయ్యాడు. కోహ్లి 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు.

# టీమిండియా ఓపెనర్లు వాళ్లే..
## అతడొక ఎక్స్ ఫ్యాక్టర్: సూర్య



బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో టీమిండియా కొత్త ఓపెనింగ్ జోడీతో ముందుకు వెళ్లనున్నట్లు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ భారత ఇన్నింగ్స్ ఆరంభిస్తాడని తెలిపాడు. అంతేకాదు.. మయాంక్ యాదవ్ ఈ సిరీస్ సందర్భంగా అరంగేట్రం చేసే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చాడు.

### సూర్యకుమార్ సారథ్యంలో

కాగా రెండు టెస్టులు, మూడు టీ20లు ఆడేందుకు బంగ్లాదేశ్ జట్టు భారత్‌కు వచ్చింది. ఈ క్రమంలో చెన్నై, కాన్పూర్ టెస్టుల్లో గెలుపొందిన రోహిత్ సేన.. సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ క్రమంలో సూర్యకుమార్ సారథ్యంలో టీమిండియా టీ20లకు సిద్ధమైంది. ఇరుజట్ల మధ్య ఆదివారం గ్వాలియర్‌లో తొలి మ్యాచ్ జరుగనుంది.

### టీ20 మ్యాచ్‌కు సరిపోయే పిచ్

ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్ తమ ప్రణాళికల గురించి వెల్లడించాడు. "ఈసారి అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ ఇన్నింగ్స్ ఆరంభిస్తాడు. ఇక మేము ఇక్కడ రెండు రోజులు ప్రాక్టీస్ చేశాం. అయితే, వికెట్ మరీ లోగా, స్లోగా ఏమీ లేదు. కొంతమంది మూడు రోజులు కూడా ఇక్కడ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. వికెట్‌లో ఎవరికీ పెద్దగా తేడా ఏమీ కనిపించలేదు. టీ20 మ్యాచ్‌కు సరిగ్గా సరిపోయే పిచ్ ఇది. అయితే, మ్యాచ్ ఏకపక్షంగా మాత్రం ఉండబోదనే అనుకుంటున్నాం" అని సూర్య తెలిపాడు. ఇక తొలిసారిగా టీమిండియాకు ఎంపికైన యువ పేసర్ మయాంక్ యాదవ్ గురించి ప్రస్తావ-నకు రాగా.. అతడిని 'ఎక్స్ ఫ్యాక్టర్'గా సూర్యకుమార్ అభివర్ణించాడు.

### అతడొక ఎక్స్ ఫ్యాక్టర్

"ప్రస్తుతం జట్టులో చాలా మంది యువ ఆటగాళ్లే ఉన్నారు. వారిలో ఎవరి ప్రత్యేకత వారిది. ఇక మయాంక్ విషయానికొస్తే.. అతడు ఎక్కువగా నెట్స్‌లో ప్రాక్టీస్ చేయలేదు. అయితే, మయాంక్ ఆట తీరు ఎలా ఉంటుందో అందరూ ఇప్పటికే చూశారు. అతడి రాక వల్ల జట్టు బౌలింగ్ విభాగానికి అదనపు బలం చేకూరుతుందనడంలో సందేహం లేదు. అతడొక ఎక్స్ ఫ్యాక్టర్‌గా కనిపిస్తున్నాడు. ఫ్రాంఛైజీ క్రికెట్‌లో అతడి ఎక్స్ ట్రా పేస్‌ను మనం చూశాము. కాబట్టి మయాంక్‌పైనే అందరి దృష్టి ఉంది. జట్టులోని మిగతా యువ ఆటగాళ్లు కూడా తమను తాము నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఏదేమైనా మయాంక్ జట్టుతో చేరడం శుభసూచకం. టీమిండియాకు అతడి వల్లే మేలు జరుగుతుందని భావిస్తున్నా" అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు.

### గాయం నుంచి కోలుకుని

కాగా ఈ ఏడాది ఐపీఎల్-2024లో అరంగేట్రం చేశాడు ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ మయాంక్ యాదవ్. లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడిన రెండు మ్యాచ్‌లలో గంటకు 150కి పైగా కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న అతడు బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యాడు. ఐపీఎల్ సందర్భంగా గాయపడిన అతడు ప్రస్తుతం పూర్తిస్థాయిలో కోలుకుని ఆటలో రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు.

# బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త : గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్!





సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూసుకుంటే, సంయుక్త ప్రస్తుతంపెద్ద సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్ సరసన 'స్వయంభూ' చి పలు త్రంలో నటిస్తుండగా, మలయాళంలో మోహన్‌లాల్ సరసన 'రామ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, బాలీవుడ్‌లో 'మహారాగ్ని' సినిమాతో కూడా సంయుక్త ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం.

# ఒక్క క్షణం మతి పోగొట్టిన నటవారసురాలు





సారా అలీఖాన్ - అందం.. ప్రతిభ.. అణకువ.. ఇలా ఏ కోణంలో చూసినా ది బెస్ట్ ఇన్ బాలీవుడ్. మామ్ అమృతను పోలి ఉండే సారా, పాపా సైఫ్ సలహాతో చిత్రసీమలో ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ అందుకునే దిశగా సాగుతోంది. ఇప్పటికే తాను నటించిన సినిమాలతో నటిగా పేరు తెచ్చుకుంది. మరోవైపు ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ లోను ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నిరంతరం సామాజిక మాధ్యమాల్లో సారా అలీఖాన్ ఫోటోషూట్లు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా అద్భుతమైన అబుజానీ సందీప్ కోస్లా డిజైనర్ గౌనులో సారా కనిపించింది. గోల్డెన్ గౌను కాంబినేషన్ యాక్సెసరీస్‌లో రెట్రో గ్లామర్‌ను వెదజల్లుతూ కనిపించింది సారా. వెండి ఒత్తులతో మిరుమిట్లు గొలిపేలా అందంగా అలంకరించిన ఆకర్షణీయమైన గోల్డెన్ గౌనులో అద్భుతమైన రూపంతో సారా అభిమానులను థ్రిల్ చేసింది. సారా ధగధగా మెరిసే వెండి డిజైన్లతో అలంకరించిన స్లీవ్‌లెస్ గోల్డెన్ గౌనులో ఓపెన్ హిప్ ..థై స్లిట్ లుక్ తో గుబులు రేపింది. బాహ్య అంతరిక్షంలో నాట్ అవుట్ ఆఫ్ ప్లేస్ అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. సారా ఈ కొత్త లుక్ లో హెడ్ టర్నర్ గా నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 45.8 మిలియన్ల మంది అనుచరులకు ఇది స్పెషల్ ట్రీట్ గా మారింది. సైఫ్ అలీ ఖాన్ - అమృతా సింగ్ ల కుమార్తె సారా అలీఖాన్. కానీ ఆమె తల్లిదండ్రులు 2004లో విడిపోయారు. తనకు ఇబ్రహీం అనే తమ్ముడు ఉన్నాడు. సారా 2018లో దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో కలిసి అభిషేక్ కపూర్ రొమాంటిక్ ఇంటర్-ఫెయిత్ లవ్ స్టోరీ %-%కేదార్‌నాథ్%-%లో నటించింది. ఆ తర్వాత రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం %-%సింబా%-%లో నటించింది. రోహిత్ శెట్టి పిక్చర్స్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ధర్మ ప్రొడక్షన్స్ ఈ సినిమాని నిర్మించాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించగా, అజయ్ దేవగణ్ తన %-%సింగం%-% పాత్రతో అతిధిగా కనిపిస్తాడు. లవ్ ఆజ్ కల్, కూలీ నంబర్ 1, అత్రంగి రే, గ్యాస్‌లైట్, జరా హాట్కే జరా బచ్కే, మర్డర్ ముబారక్ వంటి సినిమాల్లో కూడా భాగమైంది. 1942లో భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చుట్టూ తిరిగే చారిత్రాత్మక జీవితచరిత్ర చిత్రం %-%ఏ వతన్ మేరే వతన్%-%లో సారా చివరిసారిగా ఉషా మెహతాగా కనిపించింది. దీనిని కన్నన్ అయ్యర్ రచించి దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మించారు, ఇందులో ఇమ్రాన్ హష్మి, అలెక్స్ ఓ నెల్ కూడా నటించారు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. సారా నటించిన %-%మెట్రో... ఇన్ డినో%-, -%స్కై ఫోర్స్%-, -%ఈగిల్%-% విడుదలకు రావాల్సి ఉంది.

# మృణాల్ అల్ట్రా గ్లామర్.. ఆ డ్రెస్సుకే అందం వచ్చింది







సీతారామం మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్, ఈ బ్యూటీ మొదటి చిత్రంతోనే తన అందం, అభినయంతో ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా తర్వాత మృణాల్ ఠాకూర్‌కు అభిమానులుగా మారారు. ఇటీవల, హాయ్ నాన్న సినిమాతో మరోసారి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చూపించి, రెండో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే ఆ తరువాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ మాత్రం డిజాస్టర్ అయ్యింది. ఇక టాలీవుడ్‌లో ఎక్కువగా మృణాల్‌ని పెర్ఫార్మెన్స్ పరంగా ట్రెడిషన్ అమ్మాయిలా బేస్డ్ క్యారెక్టర్స్‌లో చూస్తున్నాం. కానీ, రియల్ లైఫ్‌లో ఆమె పూర్తి భిన్నంగా ఉంటుంది. మృణాల్ ఠాకూర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యేవారికి ఆమె అల్ట్రా మోడ్రన్ లుక్‌తో కనిపిస్తుందనే విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో కూడా ఆమె ఎక్కువగా బోల్డ్ పాత్రల్లో కనిపిస్తుంది. అలాగే కంటెంట్ బేస్డ్ కథలు బాలీవుడ్‌లో మృణాల్‌కి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఆమె చేతిలో పూజా మేరీ జాన్ అనే సినిమా ఉంది. దీనితో పాటు, తెలుగులో కూడా కొన్ని ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయని సమాచారం. కోలీవుడ్ ఎంట్రీ కూడా దాదాపు ఖాయమని వినిపిస్తోంది. మృణాల్‌ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఈవెంట్స్‌లో మోడ్రన్ అవుట్‌ఫిట్‌లతో మృణాల్ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ట్రెడిషనల్, క్యాజువల్ అవుట్‌ఫిట్స్ మృణాల్ ఠాకూర్ అందానికి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయనే కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా, మృణాల్ ఠాకూర్ ఐఫా ఈవెంట్ లో ఎల్లో కలర్ డ్రెస్ లో కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యాయి. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె నవ్వుతో అందంగా కనిపిస్తోంది. చెవులకు మ్యాచింగ్ బుట్టలు ధరించి, గ్లామర్ కు నిలువెత్తు రూపంలా మృణాల్ ఠాకూర్ చూపరులను ఆకట్టుకుంటోంది.

# అందాల రాక్షసి బికినీ షో

నార్త్ లో బుల్లి తెర ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ మౌని రాయ్. సుదీర్ఘ కాలం పాటు టీవీ సిరీస్ లు, షో లు చేయడం ద్వారా హీరోయిన్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్న మౌనీ రాయ్ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్ లో మోస్ట్ పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్ గానే కాకుండా కీలక పాత్రల్లో నటిస్తూ, విలన్ వేషాలు వేస్తూ కన్నులు విందు చేస్తుంది. ఆ మధ్య బ్రహ్మోత్సవం సినిమాలో రాక్షసి పాత్రలో నటించి విలనిజంతో మెప్పించి అందాల రాక్షసి అంటూ పేరు దక్కించుకున్న మౌని రాయ్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా సముద్ర అందాలను చూపిస్తూ, బికినీలో తన అందాన్ని చూపించడం ద్వారా వైరల్ అయింది. ఈమె వీడియో షేర్ చేయడం తో పాటు, అందులో బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేసిన ఈ అమ్మడికి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న మౌనీ రాయ్ ని ఇన్నాళ్లు బాలీవుడ్ మిస్ అయిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే, ఇప్పటికి అయినా వరుసగా సినిమా ఆఫర్లు వస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట అందుకు సంబంధించిన స్టిల్స్ వైరల్ అవుతున్నాయి. మౌనిరాయ్ ఈమధ్య కాలంలో వరుసగా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూడు సినిమాలతోనూ మెప్పించింది. వచ్చే ఏడాదిలోనూ ఈమె నటిస్తున్న రెండు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో మరికొన్ని సినిమాలకు సైతం మౌని రాయ్ సైన్ చేసిందని తెలుస్తోంది. ఈ స్థాయిలో వరుసగా సినిమాలు చేస్తున్న మౌని రాయ్ తాజాగా బికినీ అందాలతో మతి పోగొట్టింది. ఇంతటి అందం కేవలం మౌని రాయ్ కే సాధ్యం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. మౌని రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అయినా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెగ్యుతాజాగా మరోసారి పాతికేళ్ల పడుచు అమ్మాయిలను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే ఉయిల..ను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే న్నాయి. సైతం పక్కకు నెట్టే విధంగా చాలా అందంగా బికినీ లో ఫోజ్ ఇచ్చింది. పదేళ్లుగా ఇండస్ట్రీలో ఈమెకు సరైన ఆఫర్లు రాక పోవడం విడ్డూరంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే మరికొందరు మాత్రం ఇకపై అయినా ఈమెకు మంచి ఆఫర్లు వస్తాయేమో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

